క్లుప్తంగా

ప్రభుత్వ ఉద్యోగుల చేయూత



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

గరిడేపల్లి : మండలంలోని గారకుంటతండా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు బచ్చలకూరి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు వాట్సాప్ గ్రూప్ ద్వారా రూ.10వేలను పోగుచేసి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రతిరామ్‌నాయక్, నరేందర్, సందీప్, లచ్చిరామ్, నాగరాజు, బచ్చలకూరి కోటయ్య, మైసయ్య, నాగయ్య, మట్టయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు



రిషిక్‌కుమార్

మునగాల : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మునగాల మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన బుర్రి రిషిక్‌కుమార్ 99.998 పర్సంటైల్‌తో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించాడు. ఓపెన్ క్యాటగిరిలో 241వ ర్యాంక్, ఓబీసీ క్యాటగిరిలో 34వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా రిషిక్‌కుమార్‌ను తల్లిదండ్రులు బుర్రి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, తదితరులు అభినందించారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిలుకూరు : సూర్యాపేటలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ గణితం, సైన్స్, రంగోలి పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన చిలుకూరు మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దివ్య, వైష్ణవి, లహరి, గైడ్ టీచర్ చందా శ్రీనివాస్‌రావును మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

38వ సారి రక్తదానం



రక్తదానం చేస్తున్న రాజశేఖర్

గరిడేపల్లి : హుజూర్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు బాణోతు సీతమ్మకు సర్జరీ చేయాల్సి ఉండగా ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో గరిడేపల్లి మండలంలోని రంగాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చారుగండ్ల రాజశేఖర్ స్పందించి మంగళవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను 38వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు.

పాఠశాలకు కుర్చీలు, బీరువా బహూకరణ



కుర్చీలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆ పాఠశాలకు మంగళవారం బీరువా, పది కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఛత్రునాయక్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు బాల సైదులు, మాతంగి గోపిబాబు, వీరాంజనేయులు, వేణుగోపాల్, బీబీ జానీ, షేక్ నజీర్, గొడుగు సైదులు, సుకన్య, సోని, శాంతకుమారి, రజిని, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మోతె : మండలంలోని రావిపహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలోని రావిపహాడ్, అప్పన్నగూడెం 11 కేవీ ఫీడర్లు, సిరికొండ సబ్‌స్టేషన్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున బుధవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల ట్రాన్స్‌కో ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

నేరేడుచర్ల : మండలంలోని వైకుంఠాపురం గ్రామ కార్యదర్శి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున కోరారు. ఈమేరకు మంగళవారం నేరేడుచర్ల ఎంపీఓ హరిసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంటి నిర్మాణ అనుమతి కోసం కార్యదర్శి డబ్బులు వసూలు చేశాడని, అయినా పనులు చేయనీయడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఇంటర్‌లో ‘ప్రభుత్వ’ విద్యార్థుల ప్రతిభ



ఆర్.ఇందు, హుజూర్‌నగర్



జి.యమున, హుజూర్‌నగర్



ఆర్.శివసంతు, హుజూర్‌నగర్



అఖిల, నేరేడుచర్ల



బి.జోష్న, నేరేడుచర్ల

హుజూర్‌నగర్ : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ జె.కృష్ణయ్య, సీనియర్ లెక్చరర్ జి.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఎంపీసీ సెకండియర్ విద్యార్థి ఆర్.ఇందు 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించి కాలేజీ ప్రథమ స్థానంలో నిలవగా సెకండియర్ ఎంపీసీలో సంజన 926 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థి డి.వనజ 470 మార్కులకు గాను 461, ఎంపీసీ ఫస్టియర్‌లో ఏలియా 453 మార్కులు సాధించి మొదటి, రెండవ స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు. బైపీసీ సెకండియర్ విద్యార్థి జి.యమున 1000 మార్కులకు 922 మార్కులు, బైపీసీ ఫస్టియర్ విద్యార్థి లలితకుమారి 440 మార్కులకు గాను 306 మార్కులు సాధించినట్లు తెలిపారు. హెచ్ఈసీ సెకండియర్ విద్యార్థి శివసంతు 1000 మార్కులకు 904 మార్కులు, ఫస్టియర్ విద్యార్థి అర్పియా 500 మార్కులకు 467 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. సీఈసీ సెకండియర్ విద్యార్థి కె.నర్సింహ 1000 మార్కులకు గాను 744 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని వారు అభినందించారు.

ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో మోడల్ స్కూల్

మునగాల : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ మంగళవారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 99 శాతం, ప్రథమ సంవత్సరంలో 93 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జిల్లాలో గల తెలంగాణ మోడల్ స్కూళ్లలో తమ పాఠశాల ప్రథమ స్థానంలో ఉన్నట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : ఇంటర్మీడియట్ ఫలితాల్లో నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద గల మహాత్మా జ్యోతిరావ్ పూలే బాలికల కళాశాల, నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వి.అఖిల 972/1000, జి.స్రవంతి 953/1000, బైపీసీ విభాగంలో జాస్మిన్ 851/1000 సాధించినట్లు తెలిపారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు బైపీసీ విభాగంలో బి.మధులత 962/1000, బి.సంధ్య 966/1000, వై.సంధ్య 960/1000, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జోష్న 461/470, వసంత రామలక్ష్మి 460/470, కె.పూజిత 450/470, బైపీసీ విభాగంలో జి.వాణి 430/440, ఎస్.సాత్విక 429/440 మార్కులు సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు భానునాయక్, కడారి అనుకరణ తెలిపారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల, కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు ముందంజలో ఉన్నట్లు ఆయా కళాశాలల ప్రిన్స్‌పాళ్లు డి.విజయనాయక్, చింతల వాణి, సాయి ఈశ్వరి తెలిపారు. నడిగూడెం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.శశాంక్ 957 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సాంఘిక సాంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో పి.అఖిల 967 మార్కులు సాధించి టాప్‌లో నిలిచింది. కరివిరాల మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 73 మందికి 68 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 74 మందికి 50 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

గరిడేపల్లి : ఇంటర్మీడియట్ ఫలితాల్లో గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి పీఎంశ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.సాయి శ్రీ 978 మార్కులు, ఆర్.శైలజ 887 మార్కులు సాధించింది. బైపీసీలో బి.సారిక 956 మార్కులు, టి.శ్రీ విద్య 874 మార్కులు సాధించారు. సీఈసీలో బి.చంద్రకళ 873, ఎస్‌కె మహీబూబి 831 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.యామిని 416 మార్కులు, టి. సత్య 409 మార్కులు సాధించగా, బైపీసీలో లక్ష్మి 382, బి.ఇందు 380 మార్కులు సాధించారు. మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బైపీసీలో జి.కావేరి 379 మార్కులు, ఎంపీసీలో ఎం. శ్రీవాణి 363 మార్కులతో ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను కేజీబీవీ ఎస్ఓ శైలజ, మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రసన్న అభినందించారు.

బైపీసీలో టాపర్‌గా భవిత



బొల్లికొండ భవిత

మోతె : ఇంటర్ ఫలితాల్లో మోతె మండలంలోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన బొల్లికొండ వెంకటేశ్వర్లు కుమార్తె బొల్లికొండ భవిత ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూప్‌లో 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. భవిత కోదాడలోని మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతోంది. కళాశాల మొదటి ర్యాంకు సాధించిన భవితను కళాశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

గురుకుల, మోడల్ కళాశాల విద్యార్థుల హవా



డి.నవ్యశ్రీ



ఏ.శ్రావణి

మఠంపల్లి : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మఠంపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులం, తెలంగాణ మోడల్ స్కూల్‌లోని కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గురుకులంలో బైపీసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని డి.నవ్యశ్రీ 1000 మార్కులకు గాను 956మార్కులు సాధించింది. ఎంపీసీ ప్రథమ సంత్సవరం విద్యార్థిని బి. పూర్ణిమ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించింది. మోడల్ స్కూల్ కళాశాలలో సెకండియర్ బైపీసీ విద్యార్థిని ఏ.శ్రావణి 971 మార్కులు, సీఈసీ ప్రథమ సంవత్సవరంలో ఇ.శ్రావణి 450 మార్కులు సాధించి సత్తా చాటారు. రెండు ప్రభుత్వ కళాశాలల్లో 95 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించడంతో తల్లిదండ్రులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.

రేస్ కళాశాల విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు



ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని అభినందిస్తున్న రేస్ కళాశాల చైర్మన్ వసంత

కోదాడరూరల్ : ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం వెల్లడించిన ఫలితాల్లో కోదాడలోని రేస్ ఐఐటీ మెడికల్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారు. కళాశాల విద్యార్థి వంగవేటి అక్ష య ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించింది. అదేవిధంగా సీహెచ్.చరణ్‌శ్రీతేజ, కె.లేఖనారెడ్డి, ఎం.చరణ్‌సాయిగౌడ్ 467 మార్కులు సాధించి స్టేట్ రెండో స్థానంలో నిలి చారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను యు.అలేఖ్య 437, ఎస్‌కె.సుహానా 432 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో ఈగోటి సన్నీ 994 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు, జనగం తేజస్వీ 991, కె.కీర్తన 990 మార్కులు, బైపీసీలో పారెల్లి వర్షిత 975, కీర్తనరెడ్డి 974 మా ర్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ బాణాల వ సంత వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

‘బార్’ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల స్వీకరణ

హుజూర్‌నగర్ : ఈనెల 25న జరగనున్న హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష పదవికి సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, ఉపాధ్యక్ష పదవికి జక్కుల నాగేశ్వరరావు, కానూరు ప్రదీప్తి, కుక్కడపు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి చనగాని యాదగిరి, కానూరు ప్రదీప్తి, భూక్య నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి, గ్రంథాలయ కార్యదర్శి, క్రీడల, సాంస్కృతిక కార్యదర్శి పదవితో పాటు కార్యవర్గ సభ్యుల పదవికి పలువురు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రకటించారు. బుధవారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని దాని తదుపరి నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు వేసవిలో శిక్షణ ఇచ్చేందుకు రిసోర్స్ పర్సన్‌లకు అర్హత గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిసోర్స్ పర్సన్‌గా పని చేసేందుకు కావాల్సిన అర్హతల వివరాలు, దరఖాస్తు ఫారం నమూనా జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అర్హత గల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు ఫారాలను నింపి ఈ నెల 24వ తేదీలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. సెలెక్టయిన ఉపాధ్యాయుల వివరాలను ఈ నెల 28వ తేదీన ప్రకటించనున్నట్లు తెలిపారు.

25న మెగా వైద్యశిబిరం

నేరేడుచర్ల : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల స్టార్ హాస్పిటల్‌లో ఈ నెల 25వ తేదీన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో గుండె, గ్యాస్ట్రో వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్‌కార్డు ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

పాలకవీడు : ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్ఓ కోటాచలం సూచించారు. మంగళవారం మండలంలోని పల్లె దవాఖానాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పల్లె దావాఖానాల్లోని వైద్య విధానంపై నిర్వహిస్తున్న జాతీయ నాణ్యాతా ప్రమాణాల అంచనా నమోదును పరిశీలించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండల తీవ్రతపై క్లస్టర్ల వారీగా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో పల్లె దవాఖానాకు వైద్యుడిని నియమించనున్నట్లు తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమ, కన్సల్టెంట్ డాక్టర్ రాధిక, జిల్లా నోడల్ అధికారులు డాక్టర్లు మణిరత్నం, వీరేంద్రనాథ్, అఖిల్ కిషోర్, వైష్ణవి, మాధురి, శ్రీలక్ష్మి, సీహెచ్.శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ రేణుక, ఎంఎల్‌హెచ్‌పీలు అంజలి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ కాటయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్యాద సత్యనారాయణరెడ్డి, ప్రగడ శేఖర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పూలసింగ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆవిర్భావ వేడుకలు

కోదాడరూరల్ : పట్టణంలోని లాల్ బంగ్లాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం, లెనిన్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు వి.నరసింహారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, విజయ్, మైసయ్య, రామారావు, సలీం, వీరబాబు, నరసింహారావు, నగేష్, సురేష్, ఖాసీం, చరణ్ ఉన్నారు.



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నరసింహారావు

ముగిసిన కానిస్టేబుల్ రాంబాబు అంత్యక్రియలు



సూర్యాపేటటౌన్ : రాంబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ

మునగాల : కోదాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ నారగాని రాంబాబు(40) అంత్యక్రియలు మునగాలలో మంగళవారం ముగిశాయి. మండల కేంద్రానికి చెందిన రాంబాబు విధి నిర్వహణలో భాగంగా కోదాడ నుంచి తిరిగి స్వగ్రామం వస్తుండగా మార్గమధ్యలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. మంగళవారం సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో రాంబాబు మృతదేహానికి ఎమ్మెల్యే పద్మావతి నివాళులర్పించారు. మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు తరలివచ్చి రాంబాబుకు కడసారి వీడ్కోలు పలికారు. రాంబాబు మృతితో మునగాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కానిస్టేబుల్ రాంబాబుకు నివాళి

సూర్యాపేటటౌన్ : కానిస్టేబుల్ రాంబాబు మృతదేహానికి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎస్పీ కె.నరసింహ పూలమాలవేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థికసాయం అందించారు. ఎస్పీ వెంట మునగాల కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు రామకృష్ణారెడ్డి, వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుడి బంధువులు ఉన్నారు.

33 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి..



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1991- 92 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మంగళవారం కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 33 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి రోజులను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోప్ ఫ్రాన్సిస్‌కు నివాళి



మఠంపల్లి శుభవార్త చర్చిలో పోప్ ఫ్రాన్సిస్‌కు నివాళులర్పిస్తున్న ఫాదర్ మార్టిన్, క్రైస్తవులు

మఠంపల్లి: మఠంపల్లిలోని శుభవార్త చర్చిలో రోమన్ క్యాథలిక్కుల(క్రైస్తవుల) మతగురువు దివంగత 226వ పోప్ ఫ్రాన్సిస్‌కు మంగళవారం ఫాదర్ మార్టిన్‌పసల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈసందర్భంగా చర్చిలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి మౌనం పాటించారు. అనంతరం ఫాదర్ మాట్లాడుతూ రోమ్‌నగరానికి బిషప్‌గా పనిచేసిన ఆయన ఎంతో గొప్ప కీర్తి సాధించి 130కోట్ల మంది రోమన్ క్యాథలిక్కుల గుండెల్లో చిరస్థాయిగా నిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అల్లంబాల, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్ రెడ్డి, చర్చికమిటీ పెద్దలు బాలరెడ్డి, ఆంథోనిరెడ్డి జయభారత్‌రెడ్డి, బాలశౌరెడ్డి, ఆంథోని బాల్‌రెడ్డి, దైదారాయలు, చిన్నపురెడ్డి, జోసెఫ్ పాల్గొన్నారు.

పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన

గరిడేపల్లి : గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి అన్నారు. మంగళవారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్స్, గర్భిణులు, చిన్నారుల తల్లులు, పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి మాట్లాడారు. చిరుధాన్యాలను ఆహారంలో ఏవిధంగా భాగం చేసుకోవాలో వివరించారు. మన ఇళ్లలోనే కూరగాయల చెట్లను పెంచుకోవాలని, ఆ కూరగాయలతో ఆరోగ్యంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. సూక్ష్మ పోషకాలు, విటమిన్స్, మినరల్స్ కూరగాయలలో ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణులు, చిన్నారుల తల్లులు, పిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



పాల్గొన్న సూపర్‌వైజర్, చిన్నారులు, తదితరులు

మునగాల : పోషణ పక్షోత్సవంలో భాగంగా మునగాల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో మంగళవారం ప్రీస్కూల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బెజవాడ సరిత, టీచర్ గన్నవరపు సంధ్యారాణి, ఆయా కే.రేష్మ, చిన్నారులు, తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ముందస్తు బడిబాట

నేరేడుచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నిర్వహించిన ముందస్తు బడిబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్, జాన్, జానకిరాములు, వెంకటేశ్వర్‌రావు, శౌరి, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, నాగమణి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి



మఠంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి

నేరేడుచర్ల : వరంగల్‌లో ఈనెల 27వ తేదీన నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి కోరారు. మంగళవారం నేరేడుచర్లలో సభ వాల్ రైటింగ్‌ను పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, చిత్తలూరి సైదులు, చెన్నబోయిన సైదులు, చందమళ్ల జయబాబు, వస్కుల సుదర్శన్, బొడ్డుపల్లి సుందరయ్య, రాపోలు నవీన్, రాజేష్, నాగరాజు, వెంకన్న, హుస్సేన్, చిన లచ్చిరెడ్డి, వినాయకరావు, భిక్షమారెడ్డి, శ్రీను, భరత్, సైదులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

మఠంపల్లి : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, నాయకులు కొండేటి సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనరసింహరాజు, భద్రంరాజు వెంకటరామారావు, జాల కిరణ్‌యాదవ్, రామచంద్రయ్య, కొమ్ము సైదులు, సమ్మిడి మట్టారెడ్డి, కోటానాయక్, నాగునాయక్, రంగానాయక్, సైదానాయక్, బాలాజీనాయక్, జోజి, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నడిగూడెం : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, నాయకులు శ్రీనివాస్, గంగరాజు, సుధాకర్, శ్రీను, లింగయ్య, మౌలానా, ఎండి.జలీల్, గౌస్ పాల్గొన్నారు.

పేదల పక్షాన మాస్‌లైన్‌ది రాజీలేని పోరాటం



నేరేడుచర్ల : సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జెండా ఎగురవేస్తున్న వాసా పల్లయ్య

నేరేడుచర్ల : పట్టణంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ 56వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి వాసా పల్లయ్య పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పేదల పక్షాన రాజీలేని పోరాటాలు చేసేది మాస్ లైన్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, అంబటి భిక్షం, చందనబోయిన లక్ష్మి, పావని, సయ్యద్ రేష్మ, నాగుల్, సైదులు, రజాక్, నాగేంద్ర, సుమలత, లక్ష్మి తదితరులు ఉన్నారు.

హుస్సేన్‌బాద్‌లో లెనిన్ జయంతి

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో మంగళవారం లెనిన్ 155వ జయంతి, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి విప్లవ జోహార్లు అర్పించారు. మాస్‌లైన్ పార్టీ కోదాడ డివిజన్ సహాయ కార్యదర్శి చెరుకు యల్లయ్య మాట్లాడారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నిమ్మరబోయిన గణేష్ ఎర్ర జెండా ఆవిష్కరించాడు. దోనేటి మల్సూర్, వెంకన్న, మండవ వెంకన్న, వడకాల మహేష్, బద్దెల అనిల్, లింగరాజు, మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొనుగోలు కేంద్రం పరిశీలన

నడిగూడెం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకుడు డి.యల్లయ్య రైతులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏఓ రాయపు దేవప్రసాద్, ఏఈఓ ఉప్పయ్య, రైతులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎంకు సన్మానం

నేరేడుచర్ల : పట్టణ పరిధిలోని రామాపురం ఎంపీపీఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి బదిలీపై అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యంకు వెళ్తున్న యడవల్లి అనంతరెడ్డిని మంగళవారం పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డికి ఎంఈఓ సత్యనారాయణరెడ్డి రిలీవ్ ఆర్డర్ అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, దిప్లానాయక్, శ్రీధర్, వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, స్వాతి, అంజయ్య ఉన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

నడిగూడెం : వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు కోరారు. మంగళవారం నడిగూడెం ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు రామారావు, గురుస్వామి, గోవర్ధన్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

నడిగూడెం : వచ్చే ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకుడు డి.యల్లయ్య అన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించే డీలర్లకు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఓ రాయపు దేవప్రసాద్, ఎస్ఐ అజయ్‌కుమార్, డీలర్లు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలి

మోతె : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ కె.గోపాల్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విద్యార్థుల ప్రగతిపై నిర్వహించిన ఉపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఎల్ఎన్ చారి, గెజిటెడ్ ఉపాధ్యాయులు కె.రామనర్సయ్య, శోభాబాయి, రాజేశ్వర రెడ్డి, అమృతారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.